ప్రతి అక్షరం - ప్రజల కోసం
ప్రజాజ్యోతి
తెలుగు దినపత్రిక
జర్నలిస్టులు కావలెను
మీకు "రాసే దమ్ముందా...? అయితే రండి...
ఎవరికి కోమ్ముకాయకుండా నిజాన్ని నిర్భయంగా వార్తలు రాసే దమ్ముందా..? అయితే రండీ కలిసి పనిచేద్దాం.16 ఏళ్లుగా నిరంతరంగా ప్రజల గొంతుకై నడుస్తున్న "ప్రజాజ్యోతి" దిన ప్రతిక కుటుంబంలో పనిచేద్దాం ఎలాంటి టార్గెట్లు, ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా జర్నలిస్టుగా వెలుగొందుదాం.
- డిజిటల్ మిడియాలో ఎప్పటికప్పడు వార్తలను ప్రజల ముందు ఉంచుతుదాం.
- నిజామాబాద్ ఉమ్మడి జల్లా ప్రత్యేకం 12 పేజీలతో మీ ముందుకు వస్తుంది.
నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాలోని అన్ని డివిజన్ స్థాయి, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, ఆర్మూర్, బాన్సువాడ, జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గ (ఆర్.సి) స్థాయి రిపోర్టర్లు కావలెను.
నిజామాబాద్ సిటి, నిజామాబాద్ కలెక్టరేట్, నిజామాబాద్ క్రైం, నిజామాబాద్ రూరల్, మోపాల్, ఇందల్‌వాయి, జక్రాన్‌పల్లి, వేల్పూర్, కమ్మర్‌పల్లి, ఏర్గట్ల, ముప్కాల్, మెండోరా, ఆర్మూర్ టౌన్, ఆర్మూర్ రూరల్, నవీపేట్, బోధన్ టౌన్, బోధన్ రూరల్, సాలూరా, వర్ని, పోతంగల్, మోస్రా, చందూర్ మండలాల్లో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను. వారి వారి అర్హతుల,అవగాహనను బట్టి గౌరవ వేతనం ఇవ్వబడును.
www.prajajyothinews.com www.epaperprajajyothinews.com
సంప్రదించవలసిన నెంబర్లు : ఎడ్ల సంజీవ్ బ్యూరో ఇంచార్జ్
నిజామాబాద్ ఉమ్మడి జిల్లా. సెల్: 9059330305



తెలుగు దిన పత్రిక
ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
నిజామాబాద్
శుక్రవారం 12 ఏప్రిల్ 2024 పేజీలు 8



# ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 11:** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని దుబ్బ ఎంకే గార్డెన్ లో నిర్వహించిన సన్నాహక సభ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బిగలా, , బాజిరెడ్డి గోవర్ధన్ హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు నీరు అందక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు నీరు లేక కరెంటు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలను మభ్యపెట్టి ప్రభుత్వంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తుంది కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన అమౌంట్ ని ఇస్తున్నారు. తులం బంగారం ఇప్పటివరకు ఎవరికైనా ఇచ్చారా అనేక సమస్యలతో ప్రజలు బాధలు పడుతుంటే ప్రజల సమస్యలు పరిష్కరించకుండా చోద్యం చూస్తున్నారు బిజెపి ప్రభుత్వం ఎంపీగా ఉన్న అరవింద జిల్లాకు చేసింది ఏమీ లేదు పసుపు బోర్డు పేరుతో ఎంపీగా గెలిచిన అరవింద్ మళ్లీ అదే పేరుతో గెలవాలని చూస్తున్నారు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఎందుకు గెలవలేదు అని ప్రజలు ఆలోచన చేస్తున్నారు కెసిఆర్ ని ఎందుకు గెలిపించుకోలేక పోయామని మదన పడుతున్నారు అందుకే నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బాజిరెడ్డి గోవర్ధన్ ను గెలిపించి ఢిల్లీలో గొంతును వినిపించాలన్నారు కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలకు ఎంపీ సీట్లతో బుద్ధి చెప్పాల్సిన అవసరం వచ్చింది ఇప్పటికైనా ప్రజలు 6 గ్యారంటీలను ఇవ్వని ప్రభుత్వాన్ని నిలదీస్తూ పశువు బోర్డు ఇవ్వని అరవిందును నిలదీస్తూ బాజిరెడ్డి గోవర్ధన్ ని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి ఈ కార్యక్రమం లో మేయర్ దండు నీతూ కిరణ్ గారు,VG గౌడ్ ,సిర్ప రాజు,దారం సాయిలు, సుజిత్ ఠాకూర్,సుదాం రవిచందర్ సత్యప్రకాశ్, ప్రభాకర్ రెడ్డి,ఎనగందుల మురళి, పంచరెడ్డి సురేష్, ప్యాట సంతోష్,మధుకర్ రెడ్డి, విట్ఠల్,రామకృష్ణ,పవన్, తదితరులు పాల్గొన్నారు

## జ్యోతిబాపులేకు నివాళులర్పించిన కలెక్టర్



**నిజామాబాద్, ఏప్రిల్ 11: (ప్రజా జ్యోతి)** మహాత్మా జ్యోతిబా పూలే 198వ జయంతిని పురస్కరించుకుని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఘనంగా నివాళు లర్పించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జ్యోతిబాపులే చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే అందించిన సేవలను, ముఖ్యంగా మహిళల విద్యాభివృద్ధి కోసం అనితరసాధ్యమైన రీతిలో కొనసాగించిన కృషిని గుర్తు చేసుకున్నారు. పూలే జయంతి కార్యక్రమంలో కలెక్టర్ క్యాంప్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు...

**రుద్రూర్, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి) :** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులు గురువారం రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేసి, ఒకరినొకరు అలైబలై తీసుకుంటూ రంజాన్ శు భాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్బంగా రుద్రూర్ మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇందూరి చంద్రశేఖర్ ముస్లిం సోదరులు, సోదరీ మణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోట అరుణ్ కుమార్, కూనీపూర్ రాజారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ నిస్సార్, తీగుళ్ల వరప్రసాద్, మాశెట్టి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రైస్ల యజమానులు మీల్లింగ్ లక్ష్యాలను పూర్తి చేయాలి

### జిల్లా అదన కలెక్టర్ చంద్రమోహన్



**కామారెడ్డి, ఏప్రిల్ 11, (ప్రజా జ్యోతి) :** కామారెడ్డి జిల్లాలోనిరైస్ మిల్ యజమానులు మిల్లింగ్ లక్ష్యానికి అనుగుణంగా రోజువారీగా మిల్లింగ్ చేయాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ అన్నారు. కామారెడ్డి మండలంలోని పలు రైస్ మిల్లను గురువారం ఆయన సందర్శించారు. రోజువారి మిల్లింగ్ వివరాలను యజమానులను అడిగి తెలుసుకున్నారు. లక్ష్యం మేరకు మిల్లింగ్ చేయకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు

## ఘనంగా రంజాన్ వేడుకలు

**కోటగిరి, ఏప్రిల్11, ప్రజా జ్యోతి:**



పోతంగల్ మండలంలోని హంగార్గా ఫారం ముస్లిం సోదరులు పవిత్ర మాసం నెల రోజులు ఉపవాస దీక్ష తీసుకొని రంజాన్ పండగను పురస్కరించుకొని గురువారం ఉదయం బి ఆర్ ఎస్ ఉమ్మడి మండలాల అధ్యక్షులు ఎజాజ్ ఖాన్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు ఈద్గా వద్ద అధిక సంఖ్యలో పాల్గొని ప్రార్థనలు చేశారు ఈ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ఒకరిని ఒకరు అలింగనం చేసుకొని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు మాజీ సర్పంచ్ ఎజాజ్ ఖాన్ ఆయా గ్రామాల ముస్లిం సోదరులు , యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా నివాళులర్పించిన డిహెచ్ పి ఎస్ నాయకులు



**నిజామాబాద్ అర్బన్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 11:** నిజామాబాద్ నగరంలో వినాయక నగర్ లో గల మహనీయుల పార్కు లో గల మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా డి హెచ్ పి ఎస్ నాయకులు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో డిహెచ్పిఎస్ నాయకులు కమలాపురం రాజన్న, ఎలీషా తదితరులు పాల్గొన్నారు.

## సాలూరు లోఘనంగా జ్యోతిర్రం పూలే జయంతి వేడుకలు



**బోధన్. ఏప్రిల్ 11( ప్రజా జ్యోతి )**
సాలూరు మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన సమాజానికి చేసిన సేవలను స్మరించుకున్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు బుద్ధ రాజేశ్వర్ బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు పాండు ఎమ్మార్పీఎస్ నాయకుడు లింబూరు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బోధనలో ఘనంగా రంజాన్ వేడుకలు



**బోధన్ ఏప్రిల్ 11 ( ప్రజా జ్యోతి )**
బోధన్ లో రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. నెల రోజులపాటు పవిత్ర ఉపవాస దీక్షలు చేసిన మైనార్టీ సోదరులు బుధవారం రోజు రంజాన్ పండుగను అత్యంత వైభవంగా జరుపుకున్నారు ఉదయంనే పట్టణ శివారులోని ఈద్గా మైదానానికి చేరుకొని సామూహికంగా రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు అనంతరం ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్నారు చిన్న పెద్ద తేడా లేకుండా పేద ధనికాన్ని చూడకుండా అందరూ రంజాన్ వేడుకల్లో పాల్గొని ఉత్సాహం గా రంజాన్ పండుగ జరుపుకున్నారు పట్టణ ప్రముఖులు ఈద్గా వద్దకు చేరుకుని మైనార్టీ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## విరాళ దాతకు ఘన సన్మానం....



ముప్కాల్ :మండల కేంద్రంలో ఇటీవల కాలంలో క్రీడాకారుల సౌకర్యార్థం నూతనంగా నిర్మాణం చేపడుతున్న ఇండోర్ స్టేడియం కొరకు తన వంతు సహాయంగా రాష్ట్ర బీజేవైఎం ఉపాధ్యక్షులు నాయకుడు సంతోష్ తన వంతు సహాయంగా లక్ష రూపాయలను విరాళంగా అందించినట్లు జాతీయ క్రీడాకారులు కే. గంగాధర్ ఒక ప్రకటన లో తెలియజేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులు నాయకుడు సంతోష్ ను పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా గురువారం సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్రీడా ఉపాధ్యాయులు రాజ్ కుమార్, క్రీడాకారులు గంగారెడ్డి, దినేష్ ప్రవీణ్,నవీన్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అభివృద్ధి చెందితేనే సమాజం అభివృద్ధి చెందుతుంది అని భావించిన వ్యక్తి పులే

### మాజీ MLC ఆకుల లలిత



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 11:**
మహాత్మా జ్యోతి రావు పులే జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ %మీాజ% ఆకుల లలిత మరియు జిల్లా ఓబీసీ అధ్యక్షులు నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ భవన్ నందు జ్యోతి రావు పులే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు అదేవిధంగా వినాయక నగర్లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆకుల లలిత మాట్లాడుతూ జ్యోతిరావు ఫూలే గారు ఎంతో ఆదర్శమైన వ్యక్తి అని,మహిళల అభ్యున్నతి కోసం,పేద ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన వ్యక్తి అని అన్నారు.సమాజం అభివృద్ధి చెందాలంటే పురుషులతో సమానంగా మహిళకు విద్య అవసరం అని భావించిన పులే గారు ఆయన సతీమణితో కలిసి మొదటి మహిళా పాఠశాలను ప్రారంభించారని,మొదటగా ఆయన సతిమానికే విద్యనేర్పి ఆదర్శంగా నిలిచారు అన్నారు,సమాజంలో అణగారిన వర్గాల ప్రజల మీద చూటిస్తున్న వివక్ష పోవాలని,కులాల వారీగా ప్రజలను విభజించి తక్కువ. చేయడం సరికాదని పోరాడిన వ్యక్తి అని ఆమె అన్నారు.మద్యపాన నిషేదం కోసం పోరాటం చేశారని,జ్యోతి రావు పులే గారు చూపిన మార్గంలో అందరూ నడవని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సంతోష్,మాజీ మేయర్ ఆకుల సుజాత,నగర మహిళా అధ్యక్షురాలు రేవతి,స్వామి గౌడ్,పోల ఉష,చంద్రకళ,గాజుల సుజాత,ప్రమోద్,సునంద, విజయలక్ష్మి,నాగరాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

## సనాతన ధర్మం, మూడ విశ్వాసాలకు వ్యతిరేకంగా పోరాడటమే పూలేకు నిజమైన నివాళి




**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 11:**
జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు మాట్లాడుతూ దేశంలో మూఢవి శ్వాసాలు సనాతన ధర్మ ఆచార వ్యవహారాలు సతీసాగమనం లాంటి విధానాలకు వ్యతిరేకంగా తన జీవితాంతం పనిచేసి మహిళల పట్ల వివక్షతను విడనాటటానికి వారిలో చదువు చెప్పిం చాలని బాలికలకు పాఠశాల ప్రారంభించారని మొట్టమొదట బయలు మహిళలకు చదువు చెప్పిన వ్యక్తి జ్యోతిరావు పూలే అని వ్యతిరేకిస్తూ అనేక ఉద్యమాలు కొనసాగించారని నేటి బిజెపి ప్రభుత్వం తిరిగి సనాతన ధర్మాన్ని ఆచరించడానికి కోరుకుంటున్నాను సనాతన ధర్మాన్ని వ్యతిరేకించిన వారిపైన దాడులు దౌర్జన్యాలు కేసుల పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని నేటి బిజెపి విధానాలకు వ్యతిరేకంగా ప్రజలందరూ పోరాడినప్పుడే పూలే ఆలోచనలను కొనసాగించిన వారమవుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్ రాములు, పల్లపు వెంకటేష్, మరియు సీనియర్ నాయకులు గంగాధరప్ప, జిల్లా నాయకులు విగ్నేష్, మరియు నాయకులు మహేష్, కటారి రాములు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యను అందించడంలో కృషి చేసిన మహోన్నతుడు



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 11:**
మహాత్మ జ్యోతిబాపూలే ప్రజలకు విద్యను అందించడంలో ఎంతో కృషి చేసిన మహోన్నతుడని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కెంపుల నాగరాజు అన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా నిజామాబాద్ నగరం లోని జ్యోతిబాపూలే చౌరస్తా వద్దగల అమరవీరుల పార్కులో జ్యోతిబాపూలే విగ్రహానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కెంపుల నాగరాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే ప్రజలకు విద్యను అందించడంలో ఎంతో కృషి చేసిన మహోన్నతుడని, ఆయన తో పాటు సతీమణి అయినటువంటి సావిత్రిబాయి పూలే తో కలిసి మహిళలకు విద్యను అందించారు అని, ఫులే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించారు అని అన్నారు. అతను వితంతువుల కోసం ఒక గృహాన్ని స్థాపించారు అని, భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి స్థానిక భారతీయులు అని అన్నారు. అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన మహనీయుడు అని అన్నారు. ఫులే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ ను ఏర్పాటు చేశారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, సామాజిక సంస్కరణ ఉద్యమంలో ఫులే ఒక మహనియుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ రాష్ట్ర ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి రేవంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనుగందల మురళి, జిల్లా బీసీ నాయకులు శివ ముదిరాజ్, కస్తురి కృష్ణ, పి.సురేష్, కుర్లె శివ, విద్యార్థి విభాగం జిల్లా నాయకుడు నవతే ప్రతాప్, జిల్లా అధికార ప్రతినిధి అమంద్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే....



**రుద్రూర్, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి) :**
రుద్రూర్ మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో రుద్రూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రుద్రూర్ మండల అధ్యక్షులు ఆలపాటి హరికృష్ణ మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. నిరుపేదలైనటువంటి ప్రజలందరూ విద్యావంతులు కావాలని సంకల్పంతో పేద ప్రజలందరినీ విద్యావైపు మళ్లించిన మహాగనుడు అని, ఇలాంటి ఎన్నో గొప్ప గొప్ప పనులు మహాత్మ జ్యోతిరావు పూలే చేశారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో రుద్రూర్ బిజెపి మండల అధ్యక్షులు ఆలపాటి హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి ఏముల గజేందర్, వడ్ల సాయినాథ్, బీజేవైఎం మండల అధ్యక్షులు కుమ్మరి గణేష్,విజయ్, శంకర్, సాయబ్రావు, నితిన్, మహేందర్, శానం బాలు, వెంకటేష్, రుద్రూర్ మండల బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే 198 జయంతి ఘనంగా నిర్వహణ.

**కోటగిరి, ఏప్రిల్ 11, ప్రజా జ్యోతి .**
మహాత్మ జ్యోతిబాపూలే 198వ జయంతి ఘనంగా బోధన్ గౌడ్స్ కాలనీలో గురువారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి కాలనీలో ఉన్న ఉపాధ్యాయులు ఉద్యోగులు ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘ నాయకులు పాల్గొన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే సమాజంలోని అణగారిన వర్గాల వారికి ఎంతో కృషి చేయడం జరిగింది. అలాగే స్త్రీల ఉద్ధరణ కోసం కూడా ఆయన కృషి చేశారు ఆయన భార్యతో కలిసి బాలికల కోసము 1848లో పాఠశాలలకు ప్రారంభించడం జరిగింది.బ్రహ్మణియ వ్యవస్థ కు వ్యతిరేకంగా గులాంగిరి అనే పుస్తకాన్ని రాశారు, ఆధునిక భారతదేశ చరిత్రలో అత్యంత ప్రభావం చూపిన టువంటి నాయకులలో మహాత్మ జ్యోతిబాపూలే ఒకరు చత్రపతి శివాజీ మహారాజ్ గారి చరిత్రను మన సమాజానికి తెలియజేసిన వ్యక్తి, వితంతు పునర్వివాహాలు నిర్వహించడం ద్వారా ప్రజలలో చైతన్యం తీసుకువచ్చారు.అని వక్తలు పేర్కొన్నారు.కార్యక్రమం ఉపాధ్యాయులు కాంబ్లీ విట్టల్ ,మల్లా మారి మల్లికార్జున్ సార్, వ్యాపారే గంగాధర్ సార్. ఏషాల గంగాధర్ , ప్రసాద్, ప్రకాష్, మాధవరావు సార్, కృష్ణ, అంతేశ్వర్, విజయ్ రామా గౌడ్ పాల్గొన్నారు.



# ఘనంగా రంజాన్ పండగ వేడుకలు



**సిరికొండ, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్**
మండలంలోని అన్ని గ్రామాలలో గురువారం రంజాన్ పండగ వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా మైనారిటీ సోదరులు నెల రోజుల నుండి కఠిన నియమనిష్టలతో కూడిన రోజా ఒక్క పొద్దులు ఉంటూ బుధవారం రాత్రి నెలవంక కనిపించడంతో గురువారం పండగను జరుపుకున్నారు ముందుగా ఉదయం ముస్లిం సోదరులు ఈద్గాహ ల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు ఒకరినొకరు సోదర భావంతో అలైబలై చేసుకొని ఈద్ ముబారక్ పండగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు ఒక మైనారిటీ సోదరులే కాకుండా ప్రతి ఒక్కరు మైనారిటీ సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలియజేసి తమ సోదర భావాన్ని చాటుకున్నారు కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ మీడియం అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్దాన్, ముషీర్, గౌస్ బాషా, సలీం, సల్లావుద్దీన్, రైస్, అన్సార్ లియా కత్ అలీ, సలాం, ఆసిఫ్, షబీర్, మహబూబ్ అలీ మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.

# బాబా జ్యోతి రావు పులే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ.



**కోటగిరి, ఏప్రిల్ 11, ప్రజా జ్యోతి.**
కోటగిరి మండల లోని అంబేద్కర్ విగ్రహం దగ్గర బాబా జ్యోతిరావు పూలే జయంతిని గురువారం ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే గారు ఆ రోజుల్లో ఉండే సాంఘిక దురాచారాలపై తీవ్రంగా పోరాడి ,స్త్రీ విద్య పై శ్రమించారన్నారు, తన భార్య అయిన మాత సావిత్రిబాయి పూలే గారిని బహుజన వాడలకు పంపించి స్త్రీల ను విద్యావంతులుగా తీర్చిదిద్దారని కొనియాడారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు అధ్యక్షులు మీర్జాపురం చిన్న సాయన్న కాంగ్రెస్ పెద్దలు మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్, కోటగిరి గ్రామ మాజీ సర్పంచ్ పత్తి లక్ష్మణ్, పెద్దలు వల్లేపల్లి శ్రీనివాసరావు, బర్ల మధు, బ్యాగరీ రాములు, కొత్తపల్లి సైదయ్య ,వాగే రావు దేశాయ్, పాల గంగారం, దావులయ్య, ఎమ్మార్పీఎస్ లాలు, కూచి సిద్దు, తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిబాపూలే ఆశయాలను కొనసాగించాలి



ముప్కాల్ : అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిబాపూలే ఆశయాలను కొనసాగించాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ అన్నారు ఈ సందర్భంగా జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా గురువారం ముప్కాల్ మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన ఎంతగానో కృషి చేశారని, వితంతు వివాహాలను ప్రోత్సహించాడని బాల్యవివాహాలను నిషేధించాలని ఉద్యమించాలన్నారు అదేవిధంగా అన్నదాన వర్గాల కోసం పాఠశాలలను నెలకొల్పి విద్యను అందించాలని ఆయన అడుగుజాడల్లో మనమందరం నడవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రఘు, రాజేశ్వర్ భూమేశ్వర్, ఆనంద్, బీసీ యువ నాయకులు నరేష్, రామరాజు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిద్దాం

**సిరికొండ, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్**
భారతదేశాన్ని పట్టిపీడిస్తున్న కుల వివక్ష, అంటరానితనం, మహిళలపై సాంఘిక దురాచారాలకు, సామాజిక రుగ్మతలకు మూలం ఆ విద్యయే అని గ్రహించి, మనిషిని మహోన్నతుడిగా తీర్చిదిద్దేది విద్య ఒక్కటే అని నమ్మి, అణగారిన వర్గాల అభ్యున్నతి కొరకు, మహిళల విద్యా వ్యాప్తికి అహర్నిశలు శ్రమించిన సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించాలని సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ఆర్. నర్సయ్య పిలుపునిచ్చారు. సామాజిక విప్లవోద్యమ పితామహుడు, సంఘ సంస్కరణలకు,మహిళల విద్యకి ఆద్యుడు, సత్యశోధక్ సమాజ స్థాపకుడు మహాత్మా జ్యోతిరావు పూలే 197 వ జయంతిని గురువారం సత్యశోధక్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. మొదటగా సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ఆర్ నర్సయ్య జ్యోతిరావు పూలే చిత్ర పటానికి



పూలమాలనలంకరించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ..... సామాన్యుడిగా మొదలై ఒక సామాజిక ఉద్యమ కెరటంగా ఎదిగిన పూలే జీవితం అందరికీ ఆదర్శప్రాయమని, అనాదిగా సమాజంలోని దురాచారాలు, మూఢ నమ్మకాలు, రుగ్మతలను కూకటి వేళ్లతో సహా పెకిలించి, సమాజంలోని మనుషులు అందరూ ఒక్కటే అని చాటిన నవ యుగ చైతన్య క్రాంతి కారకుడు జ్యోతిరావు పూలే అని అన్నారు. లింగ వివక్షత, అవిద్య ,అజ్ఞానం కుల వైషమ్యాలు ప్రగతి నిరోధకాలని మనుషుల మధ్య సంబంధాలను మరింతగా దూరం చేస్తాయని చెప్పి మానవులు జ్ఞానవంతులు అయితే మనుగడ పురోగతిని చెందుతుందని ప్రగాఢంగా నమ్మిన పూలే అన్ని వర్గాల ప్రజలకు మార్గదర్శి అన్నారు. విశాల ప్రపంచంలో మానవ ధర్మం సన్మార్గంలో ప్రయాణించాలని సత్య శోధక్ సమాజాన్ని స్థాపించి, భేదభావాలు లేని సామరస్యంతో కూడిన, ఆశాజనకమైన సమాజ నిర్మాణం పూలే ధ్యేయమని నమ్మిన, ఆయన మార్గంలో మనమంతా పయనించి మహనీయుని ఆశయాల సాధనకు కృషి చేయడమే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కోటగిరి ఉమ్మడి మండలాల్లో ఈద్గా వద్ద రంజాన్ పండగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు

**కోటగిరి, ఏప్రిల్ 11, ప్రజా జ్యోతి.**
కోటగిరి పోతంగల్ మండలాలలోని వివిధ గ్రామాలలో రంజాన్ పండగ సందర్భంగా ఈద్గా వద్ద ఉదయం 9 గంటలకు ముస్లిం సోదరులందరూ నూతన వస్త్రాలు ధరించి ప్రత్యేక ప్రార్థనలను చేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముస్లిం సోదరులకు పవిత్ర మాసమైన రంజాన్ నెల ఉపవాస దీక్షతో ఉండి భక్తిశ్రద్ధలతో అల్లాను కొనియాడతారని వారన్నారు ఈ మాసంలో పేదలకు ఎవరికి తోచినంత వారు సహాయ సహకారం లో అందిస్తారన్నారు ఈద్గా వద్ద ప్రార్థనలు ముగించుకున్న అనంతరం ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు ఈరోజు నా ప్రత్యేక సేమియా పాయసాన్ని స్నేహితులందరికీ ఆహ్వానించి వారికి అందించడం జరుగుతుంద౯న్నారు ఈ మాసంలో చేసిన సేవలు అల్లా మాకు



కనికరించి ఆయురారోగ్యాలతో ఉంచు తారన్నారు హిందూ ముస్లిం లు ఒకరికొకరు బాయ్ బాయ్ అంటూ ఆలింగ నం చేసుకు న్నాం రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలియ జేశారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతం గల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పుప్పల శంకర్, కోటగిరి కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షులు షాహిద్, ఎంపిటిసి కొట్టం మనోహ ర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు హిందూ ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ పార్లమెంట్ ప్రభారిగా నాయకుడు సంతోష్



ముప్కాల్ : మెదక్ పార్లమెంట్ బిజెవైఎం ప్రభారీ గా నాయకుడు సంతోష్ ను బిజెవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాయకుడు సంతోష్ ను నియమిస్తూ బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సెవెల్ల మహేందర్ ఉత్తర్వులు విడుదల చేసారు. ఈ కార్యక్రమం లో కొలిప్యాక నవీన్, సతీష్,సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కోటగిరి, ఏప్రిల్ 11, ప్రజా జ్యోతి.**
కోటగిరి మండల కేంద్రంలో ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి మాజీ ఎంపీటీసీ సలీం ఇంటి వద్ద ముస్లిం సోదరులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలమంచిలి శ్రీనివాస్ కు మాజీ ఎంపీటీసీ సలీం శాలువాతో సన్మానించారు ప్రతాప్ సింగ్, నాయకులు వల్లపల్లి శ్రీనివాసరావు, ముస్లిం మైనార్టీ సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ పండగను శాంతియుతంగా జరుపుకున్నందుకు చాలా సంతోషకరమన్నారు ఇందు ముస్లింలందరూ బాయ్ బాయ్ అంటూ చేసుకొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఒకరికొకరు ఆలింగనాన్ని చేసుకున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రంజాన్ వేడుకలు..

### భక్తిశ్రద్ధలతో ముస్లింల ప్రార్థనలు



**మాక్లూర్,ప్రజాజ్యోతి,ఏప్రిల్ 11**
మండల వ్యాప్తంగా రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముస్లింలు మసీదులకు వెళ్లి భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. చిన్న,పెద్దలు పరస్పరం ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈద్గాల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.



**రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన జడ్పీ చైర్మెన్**

జడ్పీ చైర్మెన్ విఠల్ రావు మండల ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఈద్గా వద్ద మైనార్టీ సోదరులను కలిసి ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# లక్ష్మీ కాలువ నీటి విడుదల



ముప్కాల్ : శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ప్రధాన కాలువల్లో ఒకటైన లక్ష్మి కాలువ నీటిని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యం రెడ్డి గురువారం విడుదల చేశారు. వారు 50 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరిగిందన్నారు. నీటి విడుదల కు సహకారం అందించిన కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి సునీల్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో డి. ఈ సురేష్, ఏఈఈ శేఖర్,మండల కిసాన్ కేత్ సాగర్ రెడ్డి,ముస్కు మోహన్, ఏలేటి విజయ్, రాములు,కొమ్ముల శ్రీనివాస్, ముత్తెన్న, సందీప్ తదితరులు పాల్గొన్నారు.